TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :118 prajadivvs57@gmail. com బుధవారం , ఫిబ్రవరి-25, 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

## ప్రాణాలను మింగుతున్న పాలు

పాల కల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

ఇప్పటికే నలుగురు మృతి : మరో నలుగురి పరిస్థితి విషమం

పాలవ్యాపారి గణేష్ అరెస్ట్, పరీక్షలకు పాల నమూనాలు

కల్తీపాల ఘటనలో

**12 మందికి చికిత్స**

వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది

వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్



2

## శ్రీవారి లడ్డూను బజారుకీడ్చిన నేతలు

తిరుమల లడ్డూ కల్తీపై.. నేడు అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చ

దేవదేవుడిని రోడ్డుకు లాగిన వైసిపి

విడియాతో చిట్ చాట్‌లో మంత్రి లోకేశ్



2

## హిందూ దివ్యాంగురాలుపై సామూహిక అత్యాచారం

బంగ్లాదేశ్‌లో ఆగని దారుణాలు

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవు తున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి ..మిగతా 2లో



# అన్ని జిల్లా కేంద్రాల్లో... కాంగ్రెస్ కార్యాలయాలు

## మెట్రో రెండో దశ విస్తరణకు అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్రం షరతు

మెట్రో స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం



రోహిత్ వేముల చట్టం

**తెచ్చేందుకు కృషి**

రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం

డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్

ఖమ్మంలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు

గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు

మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయాలు

హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆవెదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూతప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించు కునేలా అవగాహన కొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాకలు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ ..మిగతా 2లో



## లోకేశ్, చంద్రబాబుల ఆదేశాలతోనే దాడి

తన ఇంటిపై దాడికి పన్నాగం వారిదే అన్న అంబటి

తన ఇంటిపై జరిగిన దాడికి చంద్రబాబు, లోకేష్ ఆదేశాలే కారణమని మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి పునరుద్ఘాటించారు . సాయంత్రం ఐదునుంచి రాత్రి పన్నెండు గంటలవరకూ తన ఇంటిపై దాడి జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని, ఇది చంద్రబాబు, లోకేష్‌ల కుట్ర కాదా అని ప్రశ్నించారు. సోమవారం విడియాతో మాట్లాడిన అంబటి.. ' రాజమండ్రి జైలు నుంచి విడుదలైనప్పటినుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వచ్చి సంఘీభావం ప్రకటించారు. వారందరికీ నా ధన్యవాదాలు. నేను జైలులో ఉన్నప్పుడు మా అధినేత జగన్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. 18 రోజులు జైలులో ఉండి బయటకు వచ్చిన తర్వాత ప్రెస్ విట్ పెట్టి వాస్తవాలు వివరించే ప్రయత్నం చేశాను. నన్ను ..మిగతా 2లో



## నేపాల్లో లోయలో పడ్డ బస్సు

18 మంది మృతి

నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ధాడింగ్ జిల్లాలో ఓ ప్రయాణికుల బస్సు లోయలో పడి 18 మంది మృతిచెందారు. మరో 28 మంది గాయపడ్డారు. పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. బస్సు అదుపుతప్పి త్రిశూలీ నదిలోకి ..మిగతా 2లో

## సరోగసి అక్రమాలపై విచారణ

ఇడి కస్టడీకి డాక్టర్ నమ్రత

కోర్టు ఆదేశాలతో విచారణకు సిద్ధం

సృష్టి సరోగసీ అక్రమాల కేసులో అరెస్టైన డాక్టర్ నమ్రతపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో మరింత వేగం పెరిగింది. ఈ కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం రెండు రోజుల పాటు ఈడీ కస్టడీలో విచారణ జరగనుంది. ఈ కేసు ..మిగతా 2లో



## ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల

ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్ సమాధానం

రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఈ జాబ్ క్యాలెండర్‌లోనే డీఎస్సీ పోస్టులను కూడా చేర్చనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇది ఉపాధ్యాయ వృత్తిని ఆశించే వేలాది మంది అభ్యర్థులకు పెద్ద ఊరటనిచ్చే ..మిగతా 2లో



## కేటీఆర్ సేన లేదా సమితి బోగస్ సంస్థలు



నా పేరుపై ఎటువంటి సంస్థలు లేవు : కేటీఆర్

2

## గోవర్ధన గిరిదారి అలంకారంలో లక్ష్మీ నరసింహస్వామి



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం స్వామివారు గోవర్ధన గిరిధారి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్నారులు వేసిన దశావతార వేషధారణలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. విష్ణుమూర్తి పది రూపాలను ప్రతిబింబించేలా రంగురంగుల దుస్తులతో చిన్నారులు చేసిన ప్రదర్శనలు చూపరులను కట్టిపడేసాయి ఈ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో అలారారింది. చిన్నారుల ప్రతిభను చూసి భక్తులు, ఆలయ అధికారులు హర్షద్వానాలతో చిన్నారులను ఆశీర్వదించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, వేదపారాయణాలు నిర్వహించారు. రాత్రి సింహ వాహన సేవ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఈఓ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు, ఆలయ అధికారులు పాల్గొని ఏర్పాట్లు పరిశీలించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రాణాలను మింగుతున్న పాలు

రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గణేష్ ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సవిపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం



వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణేళిష్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది.

# కల్తీపాల ఘటనలో 12 మందికి చికిత్స

కల్తీ పాల ఘటనలో ఆస్పత్రుల్లో 12 మంది ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిగా ఉన్న పాల వ్యాపారి 126 కుటుంబాలకు పాలు పోసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ కిడ్నీ బాధిత ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీతో కలిసి వీరపాండ్యన్ క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారు కూడా వైద్యులను సంప్రదించాలని సూచించారు. బాధితుల వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సవిపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో పలువురు వివిధ ఆస్పత్రుల్లో చేరారు.



# నేపాల్లో లోయలో పడ్డ బస్సు : 18 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 45 మందికి పైగా ప్రయాణికు లున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, అతివేగం వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# లోకేశ్, చంద్రబాబుల ఆదేశాలతోనే దాడి

మొదటి పేజీ తరువాయి...

అరెస్టు చేసి తీసుకెళ్ళిన తర్వాత నా ఆఫీసు, ఇల్లు తగలబెట్టాలని నిర్ణయించుకున్నారు. మా ఇంట్లోనుంచి నా భార్య, కూతుర్లు వెనుకనుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఇందుకు సీఎం చంద్రబాబే బాధ్యుడు. ఏడు గంటలు పోలీసులు నిర్వీర్యంగా ఉండడానికి చంద్రబాబు, లోకేష్ ఆదేశాలే కారణం.

# ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

అంశం. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరుపై ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ పలు అంశాలను ప్రస్తావించారు. ఏపీలో కేజీబీవీ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ కూడా అందిస్తున్నారని, ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయాలని, రెగ్యులర్ ప్రిన్సిపాళ్లను నియమించాలని కోరారు. దీనికి మంత్రి నారా లోకేశ్ సమాధానమిస్తూ.. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో కేజీబీవీలకు ఎక్కువ డిమాండ్ ఉందని, అడ్మిషన్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొందని తెలిపారు. జీతాల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, కేంద్రం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు చేపడతామని హామి ఇచ్చారు. ఉన్నత విద్యలో ఇంజనీరింగ్‌తో పాటు పాలిటెక్నిక, ఐటీఐల ప్రాధాన్యాన్ని మంత్రి వివరించారు. ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్న పారిశ్రామిక ఎకో సిస్టమ్‌కు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం ప్రభుత్వ పాలిటెక్నిక కళాశాల మరమ్మతులను 'క్లస్టర్ బేస్డ్ అప్రోచ్' ద్వారా వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.



# హిందూ దివ్యాంగురాలుపై సామూహిక అత్యాచారం

మొదటి పేజీ తరువాయి...

పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది.ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

# అన్ని జిల్లా కేంద్రాల్లో... కాంగ్రెస్ కార్యాలయాలు

మొదటి పేజీ తరువాయి...

క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆవెదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15 వేల కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13 వేల కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.రెండు వేల కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత, మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆవెదం తెలిపింది. ఈ మార్పుతో పాటు,



ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆవెదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన పక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన పక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆవెదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు ఈ పక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ పక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యుమ రేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, అసలైన రెండో దశ జన గణన పక్రియను వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, ఎలాంటి లోపాలు లేకుండా ఈ పక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన పక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

# శ్రీవారి లడ్డూను బజారుకీడ్చిన నేతలు

తిరుమలలో కొలువుదీరిన దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగా బయటపెడతామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలన్నీ మంగళవారం అసెంబ్లీలో పెడతామని తెలిపారు. సోమవారం అసెంబ్లీ లాబీలో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. సభకు రావడం సభ్యులుగా వారి బాధ్యత అంటూ వైసీపీ ఎమ్మెల్యేలకు ఆయన సూచించారు. అసెంబ్లీకి రమ్మని ఎవ్వరూ బొట్టుపెట్టి పిలవరంటూ ఈ సందర్భంగా వారికి చురకలంటించారు. దేవుడిని సైతం వైసీపీ రోడ్డు విదకు తీసుకురావడం బాధాకరమన్నారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు చేయడం అభ్యంతరకరమని లోకేశ్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణ వెల్లువెత్తాయి. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ నివేదికను ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది సిట్. అయితే ఈ వ్యవహారంలో తమ తప్పేవి లేదంటూ వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం తమపై అసత్య ప్రచారం చేస్తోందంటూ వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. అసెంబ్లీ లాబీలో విడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీలో మంగళవారం ప్రవేశపెడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరని వైకాపా ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైకాపా నేతలు రోడ్డు విదకు తీసుకు రావవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమన్నారు.

# కేటీఆర్ సేన లేదా సమితి బోగస్ సంస్థలు

### నా పేరుపై ఎటువంటి సంస్థలు లేవు : కెటిఆర్

తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలనుకుంటే ఖచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

# రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు కృషి

### రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

### దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం

### డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ




రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు, ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆవెదం పొందాలని వివరించారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సరోగసి అక్రమాలపై విచారణ

మొదటి పేజీ తరువాయి...

సరోగసీ పేరుతో అక్రమాలు, హవాలా, మనీలాండరింగ్ ఆరోపణలతో సంబంధం ఉండటంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ నమ్రతను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరింది. అయితే కేసు వివరాలను పరిశీలించినఈ న్యాయస్థానం. రెండు రోజుల పాటు మాత్రమే కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను తమ కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో కేసుకు సంబంధించిన కీలక అంశాలను వెలికితీసే ప్రయత్నం చేయనున్నారు. డాక్టర్ నమ్రతపై సరోగసీ సేవల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. చట్టబద్ధమైన విధానాలను పాటించకుండా, అక్రమంగా సరోగసీ వ్యవస్థను ఉపయోగించి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలు కీలక




ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో ముఖ్యంగా హవాలా, మనీలాండరింగ్ అంశాలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. డాక్టర్ నమ్రత భారీ మొత్తంలో డబ్బు సేకరించి, హవాలా మార్గం ద్వారా విదేశాలకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డబ్బు లావాదేవీలు, బ్యాంక ఖాతాలు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై ఈడీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టనున్నారు. ఈడీ కస్టడీ విచారణలో.. అక్రమంగా సేకరించిన డబ్బు తరలింపు మార్గాలు, ఇందులో పాల్గొన్న ఇతర వ్యక్తులు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నారా అన్న దానిపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సరోగసీ వ్యవస్థను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం సమాజంలో ఆందోళన కలిగిస్తోంది. ఈ కేసు ద్వారా అక్రమంగా జరుగుతున్న కార్యకలాపాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి

# పనులను వేగవంతం చేయాలి

**నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్ -**

**- తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి**

**నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి కొండా సురేఖ.**



**వేములవాడ, ఫిబ్రవరి 24 ప్రజా దివాస్** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించా రు.ఆ లయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు.వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

**ఆలయ అభివృద్ధి పనుల వివరాలు**

శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.మహా మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు.నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు
దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు..విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.

**భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

చెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.. భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు. రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు, భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.
దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్





**సిరిసిల్ల/ తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 24 ప్రజా దివాస్** ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు.పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు ఉన్నారు.

## ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నా



**ముస్తాబాద్/ ఫిబ్రవరి 24 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ముందర ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు బాధ వేణి మంజుల ఆధ్వర్యంలో నిన్నటి రోజున చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పెండింగు వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తలపెట్టిన హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడంపై ఏమిటని ప్రశ్నిస్తూ అందుకు నిరసనగా మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తూ పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు బాధ వేణి మంజుల జక్కుల రాధ నిర్మల లక్ష్మి అక్క పెల్లి దేవిక పద్మ లావణ్య సరోజన రేణుక సురేఖ జమున దేవలక్ష్మి సరళ వాణి పద్మ వకుల లక్ష్మి కరుణ తదితరులు పాల్గొన్నారు

## కుల వివక్ష దాడిలో పసికందు మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి



**ముస్తాబాద్/ ఫిబ్రవరి 24 ప్రజా దివాస్** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో కులవివక్షతో మహిళపై దాడి చేసి పసికందు మరణానికి సంభందించిన ఘటన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర మండల రజక సంఘం మరియు బీసీ, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆ దుర్మార్గులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కుల అహంకారంతో బీసీ, దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి రెండు నెలల పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయించాలని, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ ఎస్టీలపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళలకు ప్రభుత్వపరంగా 50 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని కోరుతూ.ఈ కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరనీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆ బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బడుగు బలహీన వర్గాలు ఒక్కటిగా పోరాటం చేస్తామని ఇలాంటి ఘటనలను అన్ని వర్గాల వారు, అన్ని కులాల వారు కూడా కండించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రజక మండల సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బహుజనుల జోలికి వస్తే భవిష్యత్తు లేకుండా చేస్తాం.

## జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్




**సిరిసిల్ల ఫిబ్రవరి 24 ప్రజా దివాస్** ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా లో జిల్లా రజక సంఘం అధ్యక్షులు దుబ్బాక రమేష్ గారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మన రజక కులానికి చెందిన రెండు నెలల పసిబిడ్డను హత్య చేసిన గుండాలకు కఠినంగా శిక్షించాలని ప్రభుత్వనీ హెచ్చరించడం జరిగింది హంతకుల కొమ్ము కాస్తున్న ప్రభుత్వ దిష్టిబొమ్మ దాహనము చేయడం జరిగింది అంబేద్కర్ విగ్రహం నుండి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి కొవ్వొత్తులతో చనిపోయిన పాపకు నివాళులు అర్పించడం జరిగింది పాప మరణానికి కారణమైన అగ్రవర్ణ గుండాలకు కఠిన శిక్షలు వేసే వరకు పోరాటం ఆగదు అని తెలియజేయడం జరిగిందిఇట్టి కార్యక్రమములో రజక సంఘం నాయకులు మరియు బహుజనుల నాయకులు ఎస్సీ ఎస్టీ సంఘాల అధ్యక్షులు మహిళా అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది

# గుంతలమాయంగా అర్ అండ్ బి ప్రధాన రహదారి

### - నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

**ప్రజా దివాస్ /చింతకాని** :జగన్నాధపురం--చింతకాని ప్రధాన రహదారిపై నడిరోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ గుంత లు దగ్గరకు వెళ్లే వరకు స్పష్టంగా కనిపించకపోవడంతో నిత్యం వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో రోజూ భారీగా వాహన రాకపోకలు ఉండటంతో ఏ చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీసే పరిస్థితి ఉంటుందో అని వాహనదారులు ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు రహదారి భద్రత గురించి పట్టించుకోవల సిన .సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారు తక్షణమే స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంటను పూడ్చి, అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.



# అన్నదాతను నిండా ముంచిన అకాల వర్షం

## -నేలమట్టమైన మొక్కజొన్న తోటలు

**ప్రజా దివాస్ /చింతకాని:** అకాల వర్షం చింతకాని మండలంలోని రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. ముఖ్యంగా నాగిలిగుండ గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటలు గాలివాన ధాటికి పూర్తిగా నేలమట్టమయ్యాయి. చేతికి వస్తుందనుకున్న పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**తీవ్ర నష్టం**

పంట కోతకు వచ్చే సమయంలో వచ్చిన ఈ వర్షం వల్ల మొక్కజొన్న కంకులు నేలపాలై కుళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది.

**పెట్టుబడి వృథా**

ఎకరానికి వేల రూపాయలు ఖర్చు చేసి, రేయింబవళ్లు కష్టపడి పెంచిన పంట ఇలా నేలమట్టం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

**ప్రభుత్వానికి విన్నపం**

అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని



నాగిలిగుండ రైతులు వేడుకుంటున్నారు.ప్రకృతి ప్రకోపానికి బలియైన అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, నష్టాన్ని అంచనా వేసి రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు

"కళ్ల ముందే పంట నేల రాలింది.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోకపోతే అప్పుల పాలు కావడం ఖాయం."

**– బాధిత రైతు, వేపూరి రాంబాబు నాగిలిగుండ**

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం..

**-ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా..మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..**



**ప్రజా దివాస్ /ఖమ్మం:** వెలుగుమట్ల పరిధిలో ఉన్న 60 ఎకరాల భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివసిస్తున్న సుమారు 600 పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి, జేసీబీల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అమానుషం, అతిక్రూరంగా ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు స్టే పేరుతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు స్వయంగా మంత్రి తుమ్మల ఆదేశాలతో రంగంలోకి దిగి పోలీస్ బలగాలను మోహరించి గుడిసెలు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.భూదాన్ భూములపై ఎప్పటినుంచో కన్నేసిన జిల్లా మంత్రి తుమ్మల సన్నిహితులు రియల్ ఎస్టేట్ వారు ఎప్పటి నుంచో వాటిని ఆక్రమించుకునేందుకు ప్రణాళిక తో పావులు కదుపుతూ ఈరోజు తెల్లవారుజామునే భారీ పోలీస్ బలగాలతో పేదల ఇళ్లను ఖాళీ చేయించడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఇళ్లు కూల్చివేసి నిరాశ్రయులను రోడ్డుపైకి నెట్టివేయడం మానవత్వాన్ని మరిచిన చర్యగా వారు అభివర్ణించారు.బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని మాజీ శాసనసభ్యుడిగా,మాజీ జిల్లా మంత్రిగా ప్రజల తరపున అండగా తాను నిలుస్తూ న్యాయపరంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అధికారం ఉందని పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పక తప్పదని స్పష్టం చేశారు.వెంటనే కూల్చివేతలను నిలిపివేసి, అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏరైవ్**

**-ఏ లైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ**



**ప్రజా దివాస్ / భద్రాద్రి కొత్తగూడెం** : రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఏ రైవ్ -ఏ లైవ్ -2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఏరైవ్ -ఏ లైవ్ క్యాంపైన్ -2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నార ు.సుమారుగా 3000 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ ళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు.ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేక పోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతసా ్థయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి ,విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మిక్స్ డబుల్స్ విజేతగా మున్నూరు కాపు బిడ్డ--మేఘ వర్షిత్ ను అభినందించిన పొదిల రవి కుమార్.....



**ప్రజా దివాస్ /ఖమ్మం :** హైదరాబాద్ గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న చీఫ్ మినిస్టర్ కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో 2025 మిక్స్ డబుల్. విభాగంలో ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన మన మున్నూరు కాపు బిడ్డ. వేమన మేఘ వర్షిత్ కాంస్య పథకాన్ని సాధించారు.ఈ సందర్భంగా వర్షిత్ ను అభినంది ంచిన మున్నూరు కాపు జిల్లా మరియు నగర నాయకత్వం ..మున్నూరు కాపు సీనియర్ నాయకులు శ్రీ పొదిల రవి కుమార్ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేసి అభినందించారు. ఈ అభినందిన కార్యక్రమంలో శెట్టి రంగారావు, బొమ్మిశెట్టి రమేష్, మాటేటి రవి, చౌడం నరసింహారావు, నరసింహారావు, జక్షవిప్లవ కుమార్, గుంటుపల్లి శ్రీదేవి, హారిక నాయుడు, తిరుమలశెట్టి జయ ప్రకాశ్ మరియు వాళ్ళ నాన్నగారు వేమన శ్రీనివాస్ పాల్గొన్నారు..

# ఖమ్మం భూదాన్ భూముల్లో గుడిసెల తొలగింపు నిరంకుశ చర్య

**పోలీస్ బలగాలతో పేదలపై ప్రతాపం.**

**భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి.**

**షేక్ బాజీ బాబా (జిల్లా అధ్యక్షుడు)**

**ముస్లిం లీగ్ పార్టీ ( ఐ యూ ఎసం వ) ఖమ్మం జిల్ యోవ్స్**




**ప్రజా దివాస్ /ఖమ్మం** నగర శివారులోని భూదాన్ భూముల్లో పేదల గుడిసెల కూల్చివేత పై ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (×ఖమీా) పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తీవ్రంగా ఖండించారు.భూదాన్ భూముల్లో పేదలు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని దాదాపుగా 650 కుటుంబాలకు పైగా ఇక్కడ నివాసం ఉంటున్నారని, భారీ పోలీసు బలగాలతో ఎటువంటి సమాచారం లేకుండా, జెసిబి లతో కూల్చివేయడం అమానుషమ ని, ఆయన అన్నారు. భయాందోళన వాతావరణంలో తెల్లవారుజామున 3 గంటల నుండే జెసిబిల సహాయంతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారని, ఇది అన్యాయమైన చర్య, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. పేదల పక్షాన న్యాయపరమైన పోరాటాలకు సిద్ధంగా ఉంటాం.

## రాళ్ల బండి దివ్యభారతి దశదినకర్మకు హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం...



**ప్రజా దివాస్ /కల్లూరు** ల్లూరు మండల అధ్యక్షులు రాళ్లబండి వీర బ్రహ్మాచారి గారి భార్య శ్రీమ రాళ్లబండి దివ్యభారతి గారి దశదిన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూరి నరసింహారావు గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నారపు నగేష్ గారు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వీరభద్రం గారు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణ రెడ్డి గారు, జిల్లా అధికార ప్రతినిధి షేక్ సిద్దు గారు, జిల్లా కోశాధికారి కమర్తపు వీర నాగేశ్వరావు గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.వీ.కే.చారి గారు, పెనుగోలు మండలం అధ్యక్షులు చావగాని నాగరాజు గారు, మండల కార్యవర్గ సభ్యులు నెలకుర్తి గణేష్, మోదుగు నాగమల్లేశ్వరరావు,బండారు గోపి, మరియు మండల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది